విశాలాంధ్ర

కథానిక

బడి పంతులు

ఏసు

పిల్లలు పారం చదువు తున్నారు. రణగొల నాలుగు గోడలూ దాటి ఊరంతా చొస్తున్నది. అప్పటివరకు కానిన శివయ్య బుర్ర గింగురుమంటూ దిమ్మెత్తి పోయింది. విన్నగా పొదుగాటి జెత్తం బల్లమీద "పైలెక్స" అని కొట్టేడు. కండిరీగల గొంబుడు ఒక్క మోతాదులో ఆగిపోయింది. శివయ్య బుర్ర ఇంకా యథా ప్రపంచంలో పడలేదు. కళ్ళజోడు సవరించుకుంటూ కళ్ళు తెరిచేడు "శయ్యా" అని గుడ్డలు మింగ్రుకూ. మూడో తరగతి పుత్రాళ్ళు పిలిచి "తరువాత పాఠం ఏమిటి అబ్బాయిలూ" అని అడిగేడు. ఒకడు పేజీలు తిప్పి పుస్తకం అందించేడు. కళ్లజోడు సర్దుకొని చూచాడు. "ఏమిగ్రడ్డు-తోలుగ్రుడ్డు; ఏమితోలు - జింకతోలు; ఏమిజింక - ఎర్రజింక; ఏమిఎర్ర...ఇలానే ఉంది పాఠం. కొమ్ములు తిరిగిన ఎద్దుకేమన లిట్టుగారి విరచితమైన పుస్తకం తాను కాదని పాఠం ఎలా చెప్పకుండ ఉండగలడు? పాఠం మొదలుపెట్టేడు పుత్రాళ్ళు నవ్వుతూ మెష్టీర్లలాగు పాఠపాడ్డం మొదలు పెట్టేరు. అప్పటికీ సరిలేని పాఠం వాళ్ళకూ చదువుకునగా ఉంది. అట్టాంటి పాఠం చదువుతున్న మేష్టారు మరీ చులకనగా కనిపించేడు. "ఆగండోయ్ ఇంటి దగ్గర చదువుదురుగాని, లెక్కలు చెపుతాను." అనేంతలో కామందు రాఘవయ్య బళ్ళోకి వచ్చేడు. శివయ్యలేచి నమస్కారం చేసేడు. "ఏయయ్యా పంతులు కబురంపితే ఇంటికి రాలేదు. ఇక్కడ సంగతి నీకు తెలీదే మో. తళుతూ బొచ్చిన ఏ కొత్త పంతులైనా దర్శనం చేసుకుంటాడు, ఆమాత్రం మర్యాద తెలీదు. పోనీ కబురంపినా ఫీకట్టేడే జవాబిచ్చి, అలాగైతే ఇక్కడ నీకంతో కాలం ఉండేట్టు కనిపించడం లేదు." అని కుర్చీలో కూర్చుని దులపరించేడు. శివయ్య బిత్తరపోయేడు ఇంతలో ఆసిస్టెంటు గ్రేసమ్మబయటకు వచ్చి "మీ దర్శనానికి స్కూలు అయిపోయింతరువాత వద్దామనుకుంటున్నారండి" అంది. రాఘవయ్య గ్రేసమ్మ వైపుచూపి వసిగి "కొత్త ఒన్లు వంచుకు తిరగవయ్యా "పంతులు" అంటూ వెళ్ళిపోయేడు.

శివయ్య మనస్సు పరి పరి విధాల పోయింది. ఆసిస్టెంటు గ్రేసమ్మను అడిగి సంగతులన్నీ తెలుసుకున్నాడు. ఆ ఊళ్ళో రెండుపార్టీలున్నాయి. కాని అందరిలో రాఘవయ్యగారుండగా బ్రతుకుతున్నాడు. తన దయపొందనివాళ్ళు ఏమయినా చేయగలరు. ఎవరైనా తనకు అణిగి ఉండవలసిందే. శివయ్య ఆ ఊరు కొత్తగా వచ్చేడు. ఒదిగి ఉండేవుకు శివయ్యను అలాగదిమేడు. బడి వదిలి తనదారిని తను పోతుంటే రాంబాబు వాళ్ళు అయిదుమీద కూచుని "ఏం ఈ ఊరు కేసిన కొత్త పంతులు నీవేనా" అని చెట్టుచేరు, ఆ ఆజాను బాహువు. శివయ్య తుళ్ళిపడి "నేనే నండి" "సరే వెళ్ళు, ఊ గ్రత్తగా ఉండాలి" వెవుల పిల్లిలా జారి పోయేడు వణుకుతూ శివయ్య రాఘవయ్య, రాంబాబు పదవులకోసం పంతాలాడేపులులు. వాళ్ళపక్షం రాని వాళ్ళనువలివిచంపుతారు. అచూపుడలకు డబ్బుఅశజూపిడెబ్బలాటలకు రెచ్చగొట్టి ఊరంతాస్మశానం జేస్తారు. శివయ్యకు ఊరు వాతావరణంఅంతా బోధపడి ది బడిపంతులుగా లెక్కా వారి దృష్టిలో; బ్రతుకొక అసిధారావ్రతమయింది; తన స్వచ్ఛమైన సంఘసేవకుడు వచ్చి రెండు నెలయింది. బోర్డువాళ్ళింకా జీతం పంపలేదు. గ్రేసమ్మ కూడా చాల బాధపడుతూంది. ఇంట్లో. గ్రేసు కష్టపడి ట్రయినింగ్ పూర్తిచేసుకుండె. ఉద్యోగం సంపాదించింది. కాని దరిపోని నలభైవాళ్ళు ముసలితల్లీ, ఇద్దరు తమ్ముళ్లూ, చెల్లెళ్లూ! తన కుటుంబాన్ని భారంగా పోషిస్తుంది శివయ్య ఆలోచిస్తూన్నాడు. వచ్చే 40 వరా కరిగాకాస్త బాగా నే ఆదాయం. ఆరు నెలలక్కూడా జీతం రాని రోజు లున్నాయి.

కాత్తగా ఈ ఊరొచ్చినా ఇంకా నీతంగా లేదు. అప్పుపూడాపుట్టే అవకాశంలేదు పాపం గ్రేసుదగ్గరమాత్రం ఏముంటుంది? గ్రేసుకు ఒకటోతరగతి రెండోతరగతిఇచ్చి తను మిగతాక్లాసు పుత్రాళ్ళతో వాగుతున్నాడు. ఆవేళ్ళ మామూలుగా పాఠాలు చెబుతున్నారు. కాని పిల్లలకు సరదాగా పాఠం చెబుతామనే బుద్ధిలేదు. గ్రేసమ్మతో శివయ్య ఆలోచించేడు. ఎక్కడైనా ఓ విద్యుత్పాయలు పుడతాయేమోనని; కాని తనకూ అప్పుపుట్టే లీలకనిపించిపట్టులేదు. సాయంత్రం ఇంటికి చేరేటప్పటికి శివయ్యభార్య అలివేలు బిక్కమొగంతో కూచుంది. పుత్రాళ్ళు జేపిం చుకు తింటున్నారు తిండికి. శివయ్య ఇంట్లోకి వచ్చేప్పటికి దరిద్రం పులా కనుపిస్తుంది. ఇల్లు మృత్యుగహ్వరంలా ఉంది. నా కళ్ళు నీరసించిపోయేయి. ఇంటికి ఎందుకు వచ్చేనా అని బాధ పడతాడు. ఇంటికి చేరేటప్పటికి అతని ముఖం పూర్తిగా మారిపోతుంది. ఇంట్లో వాలుగు బియ్యపుగింజలు కూడా లేవు అలివేలు కాస్త అభిమానం చంపుకొని కామందులను అడిగి ఓనాలుగు రూపాయలు తీసుకురమ్మంటుంది. కాని శివయ్యకునన్ను ఒప్పుకోలేకు. పస్తు పడడమూ కష్టమే. ఎలాగు?

అంతలో గ్రేసమ్మ శివయ్య పడుతున్న అవస్థ గమనించి నవ్వుతూ తలుపుతట్టి లోనికివచ్చింది. మీకు బియ్యం, పప్పు, ఉప్పు నిండుకున్నయన్నావుగా" అన్నది. "ఇవిగో నాలుగురూపాయలు మీకోసం సంపాదించాను. మరి నాలుగు రూపాయలు మేనాడుకుంటున్నాం లెండి!" అని నాలుగురూపాయలు శివయ్య చేతులో వుంచింది. అలివేలు తెలవనివరం పొంగి నట్టు సంతోషించింది. శివయ్య త్వరగా బజారుకు వెళ్లాడు. రెండురోజుల స్థితి తిరిగానే గడిచిపోయాయి. తరువాత శివయ్యకు మళ్ళీ గుండె బరువెక్కింది. ఇంటిలో అవస్థలు పిచ్చివాణ్ణి చేస్తున్నాయి "విధవ సాధి" అని పళ్ళు నొక్కుకుంటూ బళ్ళోకి ప్రవేశించేడు. ఏతాలు ఇంకా రాలేదు. గ్రేసమ్మ "మీరు బోర్డాఫీసు గుమాస్తాగారిని పట్టుపని, ఆయన వాటా ఆయనకు వస్తుందిప్పి జీతాలు తీసుకోరండి. మీరు వెళ్ళిపోతే మనం ఎన్నాళ్ళుయినాపస్తులుపడవలసిందే" అంగ; కాని శివయ్యకు డబ్బే, "మరచిపోయేను మెన్న నీకు ఎదిరి దగ్గర అప్పు పుట్టింది నాలుగు రూపాయలు బదులు తీసుకుని బోర్డుఆఫీసుకు వెళ్లి వస్తాను" అని అడిగేడు. గ్రేసు నవ్వుతూ 'రాఘవయ్యగారు ఇచ్చేరండి' అన్నది. కాని శివయ్యకు అతడిస్తాడని నమ్మకం లేదు.

స్కూలు అయిపోయిం తర్వాత రాఘవయ్యగారింటికి వెళ్లి నవ్వుతూ నిలబడ్డాడు శివయ్య. రాఘవయ్యకు అర్థమయింది తన సహాయానికి వచ్చినట్టు "ఏమయ్య పంతులు మనూరు పంచాయితీబోర్డు ఎలచ్చన్లు ఒత్తిన్నాయి. మరిలాగ పనజేత్తావో కరూ మువైపు వస్తు వెళ్లిడెంటుకు నిలబడ మన్నావా" అని నవ్వుతూ అడిగేడు. "సరే లెండి" అనగలిగేడు శివయ్య. "ఎలక్షన్లో పాల్గొనూడదని మావ పార్టీ ఆర్డరండి" అనకుండా ఉండలేక పోయేడు. "అయ్యకడ్డాన్లయ్యా, మా బావ బోర్డు ప్రెసిడెంటు తెలుసునా" అన్నాడు రాఘవయ్య శివయ్య 'అలాగాండి' అని చేతులు నలిపేడు. అసలు పని మరిచిపోయి అక్కడే నిలబడిపోయేడు కాస్తసేపు డబ్బు అడగలేక. మెల్లగా నోరు విగిలింది. "నాలుగు రూపాయలివ్వండి, జీతంవచ్చిన తరువాత ఇస్తానుఅన్నాడు" "ఇప్పుడు దగ్గరేం లేవయ్యా పంతులూ మీరే పూరాళ్ళిచా ఇగో ఏమ మీంట్" అని ఓర మాపుతో చూస్తూ అన్నాడు శివయ్యకు మాటేగా గుండెకు గుచ్చుకున్నాయి మాటలు. మళ్ళీ ఇంకా ఇంటికి వెళ్ళిపోయేడు. తానలాగైనా బోర్డాఫీసుకు వెళ్ళి కీతం తెచ్చుకోవాలి.

పంటిపాప మెళ్లో ముద్దు కళ్ళు తీసి ఊరంతా గాలించి పూసయ్యశెట్టి దగ్గర తాకట్టుపెట్టి మూడు రూపాయలు తీసుకున్నాడు.

ప్రొద్దుటే గ్రేసమ్మతో చెప్పి వెళదామని నేరుగా స్కూలుకు వెళ్ళేడు. తీరా పెందలాడే భోజనం చేసి తయారయ్యేటప్పటికి బంట్రోతొచ్చి అయ్యగారు కాగితం పట్టుకొని, ఇన్స్పెక్టరుగారి తాఖీదు - వారం రోజుల్లో ఇన్స్పెక్షన్ కొస్తున్నట్టు గ్రేసమ్మకు క్లాసులన్ని ఒప్పజెప్పి త్వరగా ప్రయాణ మయ్యేడు. బంట్రోతింకా ముఖం ముడుచుకొని అలానే నిలబడి ఉన్నాడు. గ్రేసమ్మ కట్టు పెట్టెలోంచి పావలాతీసి అందించగానే ముఖం చేటంత కాసుకొని వెళ్ళిపోయేడు మరుచటి రోజు గ్రేసమ్మ ఆలచిప్పంతటి కళ్ళతో ఎదురు చూస్తుంది శీతాల కోసం. బస్సుదిగి ముఖం దిగాలు వేసుకొని వచ్చేడు శివయ్య; సరాసరి స్కూలుకు గ్రేసమ్మ శివయ్య వల చూస్తూనే కొంతసేపు మాట్లాడకుండా ఆలోచించేడు. బళ్ళో పిల్లలు గోల చేస్తున్నారు. ఇద్దర్లో ఎవ్వరికీ వాళ్ళ గోల ఆపుదామనే ధ్యాసేలేదు. శివయ్య "గుమాస్తాగా చెప్పేను, కొద్దిరోజుల్లో పంపుతానన్నాడు ప్రెసిడెంటు గారిని కలుసుకుందామని ప్రయత్నించేను కాని ఆయన దర్శనందొరకలేదు. వెళ్ళినా లాభంలేదు. అయన మేష్టర్లంటే విసుకుపడతాడు." అన్నాడు. జీతాలు వచ్చినట్టే"అన్నది గ్రేసమ్మ నట్టూబస్తూ.

శివయ్య ఇంటికి వెళ్ళేసు బయ వెక్కినగుండెతో. ఇంట్లో చంటిపాప సవ్వడి వినిపించడంలేదు. స్వరం ఫెళ్ళున పేలుతోంది. స్మృతిలేకట్టు పడి ఉంది. ఆత్రంగా చేయిపేసి జూచి నట్టూర్చేసు "పాపా" అని. ఆ పాప కళ్ళు తెరవకేలేదు. అంతలో అలివేలు ఉత్తరం తీసుకొచ్చి ఇచ్చింది. అది తమ శిరిపురంలో మేష్టారుగా ఉన్నప్పుడు చేసిన అప్పులు చెల్లించమంటూ కరినంగా వ్రాసిన ఉత్తరం. ఒక్కసారి ధరుపుకున్నాడు. మూలనున్న కుర్చీలో కూలబడ్డాడు. రెండుబొట్టు కళ్ళనీళ్ళు రాలేయి కష్టంగా! ఆపుకుంటున్న దుఃఖాన్ని వాడుకుంటూ అలివేలు ఉత్తరం చూపించినందుకు నొచ్చుకుంది. పాపాయినవదిలి భర్తదగ్గరకు వెళ్ళింది పొంగి పొర్లుతోన్న దుఃఖం ఆపుకోలేక చంటి పిల్లాడిలాగ గోల పెట్టాడు. అలివేలు తన భర్త కుములు తూంటే చూ భీకిపోయింది. కాని అమాయకంగా "మంగళారం పూటే ఇదేమిటండీ, మా దండి బాబు ఎలాచూస్తున్నాడో" అంటూ అన్నంతోసం మాగాంపెడుతూన్న పిల్లాణ్ణి దగ్గర కూచోబెట్టింది. ఆడుకుంటూ ఇంట్లోకి వచ్చిన పెద్దపిల్లాడు బంతిపట్టుకొని బిక్కమొగంతో తలుపుదగ్గర నిలబడ్డాడు శివయ్య "మీకుమ్మల్లా దర్శి అన్నం పెట్టలేకపోవ్వడోయ్ నా చేతులారా చంపుతాను బాబు" అని పిల్లాణ్ణి దగ్గరకు చేర్చుకొని ఏడ్చేడు. పిల్లలు బిక్కమొగాలతో నొల్లుకున్నారు. అలివేలూ దుఃఖం ఆపలేకపోయింది. పొయిగింటివారు 'అదేయిటి' అంటూ ఆప్తులెవరేనా చనిపోయేరేమో అని నోళ్ళు చప్పరించేరు. వాళ్ళు దరిద్ర దేవత నోటిలో గిలగిల కొట్టుకుంటూన్నట్టు వాళ్ళకేం తెలుసు

మళ్ళీ గ్రేసమ్మ తెచ్చిపెట్టిన అయిదు రూపాయలతో మళ్ళీ నాలుగురోజులు కష్టంమీద గడిచాయి. పాపాయికి జ్వరం తగ్గలేదు. ఇంటి ధ్యాసంలో పిల్లలకు సరిగా పాఠం చెప్పాలని లేదు. జహూరుగాల్ నెహూర్రా పాఠం పుత్రాళ్ళకు చెపుతూ ఆ మహాపుర్షుడు, వారి కుటుంబం, వారి ధనం గురించి భాగ్యాలు కీర్తి ప్రతిష్టలూ అన్నీ పుత్రాళ్ళతో చెప్పి తనూ తన్మయుడయ్యాడు 'మా పెద్దబాబు అయిదో తరగతి పూర్తిచేసిం తరువాత వాడి గతేంకానా వాణ్ణి ఎలా చదివించగలను? అని కట్టారాచ్చాడు పుస్తకం పక్కకు పారేసేడు విసుగ్గా. రేపటికి మళ్ళీ డబ్బు లేవు ఎలాగు? గ్రేసమ్మ మాత్రం తిన కోపం ఎంతిడబ్బు అన్న ఎత్తిపించుకు రాలేదు గట్టు మీద గోడ మీద పోటులాగురోజే ఇన్స్పెక్షన్ రోజులు ఎలా వస్తూ గడపాలి అనుకున్నాడు. ఆ నేత్రాల్లో వస్తే నయం' అని పట్టు కుంటున్నాడు. ఎప్పటి కప్పుడు కూడ పనులూ తలపెట్టుకుంటే కడుపు నుముద్రిమవుతుంది.

(మిగతా 6 వ పేజీలో)

అధిక లాభార్జన పరులను రక్షించే ప్రభుత్వవిధానాలే భారతదేశంలో ధరల పెరుగుదలకు మూలకారణం

భారత రిజర్వుబ్యాంకు గత రెండు సంవత్సరాల్లోను ధరలు నిలకడగా ఉన్నాయని ఒక ప్రకటన చేసింది. కాని యిది వాస్తవం గాదని అందరికి తెలుసు. నిజానికి రోజురోజుకు ధరలు పెరిగిపోయి ప్రజలు తిండి, బట్ట కొనలేని దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి. ధరలు ఈ విధంగా పెరిగిపోవడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం అధిక ధరలను ఎందుకు అరికట్టటంలేదు? మొదలైన విషయాలు ఈ వ్యాసములో వివరించబడినవి.

గత రెండు సంవత్సరాల్లోను భారత దేశంలో ధరలు చాల నిలకడగా ఉన్నాయని జులై 7 వ తేదీన ఇండియా రిజర్వుబ్యాంకు ఒక ప్రకటన చేసింది. ధరలు ఒక ప్రక్కన విపరీతంగా పెరిగిపోయి తిండి, బట్ట కొనలేక ప్రజలు అలమటించి పోతూంటే, ధరలు పెరగలేదనీ, ఇతర దేశాలతో పోల్చిచూసుకుంటే చాల నిలకడగా ఉన్నాయని భారత రిజర్వుబ్యాంకు ప్రజలను నమ్మించ చూస్తోంది.

"గత రెండుసంవత్సరాల్లోను భారత దేశంలోని ధరల లక్షణాలు ఈవిధంగా వున్నాయి. తొలి సంవత్సరమంతా ధరలు నూటికి 21 వంతులుతగ్గాయి తరువాత మూడునెలల్లోను విడివిడిగా కొన్ని ధరలు హెచ్చినా తగ్గినా మొత్తంమీద నిలకడగా వున్నాయి 1952 మొదటి మూడునెలల అనంతరం అనగా 1952 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి మాత్రం ధరలు పెరుగుతూ వచ్చాయి."

(హిందూ జులై 9, 1953)

ప్రజలు తమ నిత్యావసరవస్తువుల ధరలన్నీ అంగుబాటు కాకుండా అవి మనగా, ఈ ధరలు తగ్గించాలని ఆందోళన జరుపుతున్నారు. ఆహారపదార్థాల ధరలు అసలే అందుబాటులో లేక పస్తులుండి ఏర్పడిందని భయం కలిగిస్తుంది. (జూన్ 26)

ప్రజల జీవితవ్యయం క్రమంగా ఏవిధంగా పెరిగిపోతున్నదీ ఈ క్రింది లెఖలవలన రుజువు అవుతున్నది.

జీవిత వ్యయం పెరుగుదల

	బొంబాయి	కలకత్తా	మద్రాసు
1947	265	309	272
1948	288	339	309
1949	292	343	323
1950	298	349	325
1951	314	370	334
1952	321	351	330
1953 (ఏప్రిల్)	342	334	354

(1939 లో 100 ప్రాతిపదిక)

(ఈ అంకెలు ప్రభుత్వ కంట్రోలు ధరలను ఆధారంచేసుకొని తయారు చేయబడినవి. వాస్తవానికి కంట్రోలు ధరకంటె బజారులో ధరలు ఎప్పుడూ ఎక్కువగానే ఉంటవని గుర్తించాలి)

ధరలు పెరగటానికి కారణాలు ఏమిటి?

కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి కృష్ణప్ప జులై 7 వ తేదీన మద్రాసులో ప్రతికావిలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ దేశం మొత్తం మీద తిండిగింజల పరిస్థితి సంతృప్తి కరంగానే ఉన్నదని చెబుతూ పాలక్షల టన్నుల గోధుమలు పదిలక్షల టన్నుల బియ్యం నిల్వ ఉన్నాయనీ తెలిపాడు.

పరకాల పట్టాభిరామారావు

'అంగట్లో అన్నీ ఉన్నాయి. అల్లుడి నోట్లోశనిగున్నట్టు' ఒక పక్కన ఇన్ని నిల్వలు ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం కొనితినలేని స్థితిలో ఉన్నారు.

'అంగట్లో బట్టఉంది. కాని ప్రజలు కొనగల్గే స్థితిలోలేరు. తిండి, బట్ట మార్కెట్ లో ఉన్నంత వరకైనా ప్రజలు ఎందుచేత వినియోగించుకోలేక పోతున్నారు? ప్రజల కొనుగోలు శక్తికి మించి ధరలు పెరిగిపోయి వారి అందుబాటులో లేకుండా పోవడమే ఇందుకు ప్రధాన కారణం.

కొనేనాథుడులేక చేతి బట్ట యెక్కడి కక్కడ నిల్వపడి పోయి ఉంది. మిల్లుబట్టలు, పంచదార ఇతరపారిశ్రామిక వస్తువులు ప్రజలు కొనుక్కోలేకపోవడం వల్ల గోదాముల్లో పడి మూల్గుతున్నాయి. 1950-51, 1951-52 సంవత్సరాల్లో జరిగిన ఉత్పత్తినిల్వ పడిపోతున్నదని పారిశ్రామికదారులు వత్తిళ్లు చేస్తున్న ఆందోళన ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం.

ఇటీవల ఆగ్రాలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో నిరుద్యోగం పెరుగుదలకు కారణాలు వివరించుతూ గత రెండు సంవత్సరాల్లో ఉత్పత్తి పెరిగినా-అది నిలవపడిపోయి ఊరకుండి, అందువలన నిరుద్యోగం వ్యాపించుతున్నదని కేంద్ర సహాయ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అంగీకరించారు.

పనుకు విడుదల కావటంలేదని పని గంటలు తగ్గించటం, కార్మికులను తొలగించివేయటం భారతదేశంలోని అన్ని పరిశ్రమలలోను జరుగుతున్న విషయమే. వేలు లక్షలుగా కార్మికులు నిరుద్యోగులౌతున్నారనే వార్తలు ఏరోజు కారోజు కొల్లలుగా వస్తున్నాయి. నిరుద్యోగ ప్రమాదం ఏర్పడిందని కడకు ప్రభుత్వంకూడా గుర్తించకతప్పలేదు.

ప్రభుత్వం విధానాలు

తిండి, బట్ట కూడా కొనుక్కోలేని స్థితిలో ప్రజలున్నప్పుడు ఏ ప్రభుత్వమైనా కనీసం నిర్వర్తించాల్సిన కర్తవ్యం ఏమిటి? ప్రజల కొనుగోలుశక్తికను గుణ్యంగా ధరలను తగ్గించాలి, జీవితావసరవస్తువుల ధరలుపెరక్కుండా అరికట్టాలి, దీనితోబాటు ప్రజల కొనుగోలు శక్తిని హెచ్చుచేయాలి. జీవిత ప్రమాణం అభివృద్ధి చేయాలి.

కాని ప్రభుత్వం ఇదేమీ చేయలేదు సరికదా తన విధానాలద్వారా ధరలు పడిపోకుండా నిలబెట్టింది.

ప్రభుత్వం ఆహార వస్తువులకు ఆ పరిమితిమీదుగా, అండి గింజలకు స్వేచ్ఛా వ్యాపారం అనుమతించుట ద్వారా ధరలు విపరీతంగా పెరిగాయి.

మార్కెట్ లో ధరలు పెరుగుతున్నప్పుడు ఆహార ధాన్యాలను ప్రభుత్వమే బాకీ డీలర్ల ద్వారా అమ్మితే ధరలు తప్పక పడిపోతాయి. కాని ప్రభుత్వం ప్రజల క్షేమంకంటే అధిక లాభపరుల క్షేమమే రక్షించ బూనుకొన్నది.

యుద్ధకాలంలో పెట్టిన కంట్రోళ్లు-ధరలు పెరగకుండా అరికట్టడానికయితే, ఇప్పుడు ధరలు తగ్గిపోకుండా అరికట్టడానికే, పెట్టుబడిదారుల లాభాల స్థాయి కాపాడుటకే, ప్రభుత్వం కంట్రోలు పద్ధతులు అవలంబించింది.

ఉదాహరణకు 1951-1952 లలో దేశంలో పంచదార నిల్వలు పెరిగాయి. సెలకు లక్ష టన్నుల చొప్పున సంవత్సరానికి 12 లక్షల టన్నులు పోగా పైన రెండు లక్షల టన్నుల పంచదార పైగా నిల్వలుంటాయని ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నాయి. కాని ప్రజలకు కొనుక్కోవలేనంత హెచ్చు ధరకు పంచదార నేడు అమ్ముతున్నారు. ప్రభుత్వం అ. లభారత పంచదార సిండికేట్ కు 44 లక్షల రూపాయలు సబ్సిడీ యిచ్చింది. మణుగుకు 1-00 ధర పెంచి బ్లాకుమార్కెట్టు రేట్లనే కంట్రోలు ధరగా పెట్టి, ధర పడిపోటానికి సిద్ధంగా ఉన్న దాన్ని నిలబెట్టింది ఈ కాలంలో పంచదార గుత్త యజమానులు ఆర్జించిన లాభాలకు మితిలేదు.

ఈ దేశంలో తృణధాన్య ఆహార పదార్థాలతోబాటు యితర జీవితావసర వస్తువులు విపరీత ధరలకు అమ్మిన ఫలితంగా పారిశ్రామికుల లాభాలు ఆయిటి కాయేసు విపరీతంగా పెరిగాయి. ప్రజల జీవిత వ్యయం పెరిగి దారిద్ర్యం హెచ్చిపోతూంటే యజమానుల ఆదాయాలు ఏ విధంగా హెచ్చిపోయాయో పెట్టుబడిదారుల పత్రికల నోళ్లందాంతేం.

భారతదేశంలోని వివిధ పరిశ్రమలలో ఆదాయాలు

(లక్షల రూపాయలలో)

	1949 - 50	1950 - 51	1951 - 51
ఆహారం	390	320	400	420
పంచదార	2500	2990	2540	3420
పొగాకు	1020	1080	990	1170
వనస్పతి	2020	2090	2170	2000
రసాయనాలు	4150	4780	5020	7140
సిమెంటు వగైరా	1910	2260	2570	3250
తోళ్ళు కాగితం	510	690	670	740
బట్టలు	25900	12070	19210	22330
జూట్	7600	7170	5540	8860
ఉక్కు, ఇనము	2780	3420	3500	4480
బొగ్గు	4750	4950	5160	5520
విద్యుచ్ఛక్తి	3660	3980	4120	4660

(ఫ్రంట్లైన్ ఇకానమిక్సు డేటాబుక్ 26 1952, పేజీ 1120)

ప్రభుత్వం అవలంబించిన సరళ విధానం ఎవరి ప్రయోజనాలకు సుఖకరంగా ఉందో చూపడానికి ఇంతకంటే వేరే సాక్ష్యం అవసరం.

విదేశాలకు ఎగుమతులు

దేశంలో అవసరాలకుపోను మిగిలిన వస్తువులనే విదేశాలకైనా ఎగుమతి చేయటం న్యాయం. ప్రస్తుతం భారతదేశంలో జరిగిన పారిశ్రామికోత్పత్తి నిజంగా భారత ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక ప్రకారం ప్రజల అవసరాలకు ఇంకా ఎంతో ఉత్పత్తి పెంచవలసి ఉంది.

అయినప్పటికి ధరలు తగ్గించి అమ్ముడానికి భారతీయ పారిశ్రామికులు, వర్తకులు తయారు కాలేదు. వీరిలాభాలకు కాపాడడానికి ప్రభుత్వం విదేశీ ఎగుమతులకు పూర్తి అవకాశం యిచ్చింది. అన్ని అడ్డంకులు తొలగించింది. అంటే భారతదేశ ప్రజలంతా ఒక ప్రక్కన అలమటించుతుండగానే విదేశాలకు ఎగుమతులు విపరీతంగా హెచ్చించి కృత్రిమంగా కొరత కల్పించటానికి ప్రభుత్వం పూనుకొందన్నమాట

యుద్ధప్రారంభం దేశంలో తలపడక్కంటికి 16 గజాల బట్ట లభ్యమైతే 1952లో 9¼ గజాలకూడా లభ్యం కాని పరిస్థితిలో, నూలులేక చేనేత పారిశ్రామికులు అల్లాడుతున్న స్థితిలో, నూలుబట్టలు ఏవిధంగా విదేశాలకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం అనుమతించిందో యీ క్రింది అంకెల వలన తెలుస్తుంది

విదేశాలకు బట్టలు, నూలు ఎగుమతులు

	నూలు (లక్షల పౌండ్లు)	బట్టలు (లక్షల గజాలు)
1948—49	70	3410
1949—50	650	7010
1950—51	740	12100
1951—52	60	3940
1952—53	170	5160

— జర్నల్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ట్రేడ్, కేంద్ర ప్రభుత్వ ప్రచురణ, జూన్ 1953

ప్రభుత్వం ధరలు తగ్గించాలి

కామన్వెల్త్ లో భాగస్వామిగా ఉన్న భారతదేశం అన్ని అమెరికన్ కూటమి యొక్క ఆర్థికవిధానంతో ముడిపడి వుంది. కొరియా యుద్ధం చేతో సామ్రాజ్యవాదులు సరుకులకొని నిల్వ చేయటము ప్రారంభించారు పరిస్థితి తంగా కూడా భారతదేశంలో ధరలు విపరీతంగా పెరిగాయి. ఎక్కడో కొరియాలో యుద్ధంరావడం ఏమిటి? భారతదేశంలో ధరలు పెరగడమేమిటి? అని ఆనాడు ప్రజా సామాన్యం ప్రశ్నించింది.

అంగుచేల భారతదేశంలో ధరలు పెరుగుదలకు కారణాలు ప్రభుత్వం అవలంబించిన ఆర్థిక పారిశ్రామిక విధానాలే ప్రధాన కారణం. పారిశ్రామికుల లాభాలకు రక్షణకల్పించే విధానాలు అని అవలంబించినంతవరకు ధరలు తగ్గుతాయనుకోడానికి అవకాశం లేదు. ధరలు తగ్గించినవాడు కాని ప్రస్తుతం పన్నునిల్వను ఖర్చుకావు. కుత్రిమంగా కల్పించబడిన సరకుల నిల్వను విదేశాలకు ఎగుమతి చేయుటద్వారా ఈ సమస్య పరిష్కరించాలని ప్రభుత్వము చూసినంతవరకు ఈ సంక్షోభం తీవ్రతరమౌతుందేగాని తగ్గదు.

ప్రభుత్వం ధరలు తగ్గించినప్పుడే ప్రజలు జీవితావసర వస్తువులు కొనగల్గుతారు. తిరిగి పారిశ్రామికులన్ని యథాప్రకారంగా ఉత్పత్తి ప్రారంభించటానికి, తొలగించబడిన లక్షలాది కార్మికులకు ఉద్యోగాలు లభించటానికి వీలవుతుంది. నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గంకూడా అప్పుడే సాధ్యమవుతుంది.

శాంతిగానం

శశాంక

నిలచెను ఒకటే నిరాశగా నల్లని మల
కలచెను నా హృదయం పరిపరి విధముల
అవిరామంగా యుగాల తరబడి
తపస్సు సాగెను!

మృత్యువువలె నీడలు బ్రతుకుల
వెన్నాడుతున్నవి గతుకుల!
కంటకమయ మార్గపు యానం
కలిగించదు మనశ్శమోధ!

అయితే కానీయ్ బ్రతుకు బడాల బిడారం
సాగించక మానదు వయసు!
క్రూర వ్యాఘ్రముల ఘోరారణ్యం
సాగిస్తున్నది మానవయత్నం!

అశల ఆ కాంక్షల వృక్షవితతి
తొలిత్తేసిన పెను తుపానులలవడి
సమతల సౌఖ్యం చూడాలని పుడమి
భీకరనగా అణుమాత్రంకూడా తొదరదు!

కల కల విరిసెను హసిశోత్పల
నా కనుకొలకుల తెల్లని ఆశలకల!
జీవిత వాతావరణమును తెంచుక
వైదొలగినదట పొలియిక పొలయిక!

గతులు తప్పి గ్రహకూటం కలతల
తెల్లబోయి నించున్నది నెలవెల!
ఖగోళ గోళాంతరములకూడా
విశ్వరహస్యం మెదిలెను నరుడా!

భూకర్షణం గ్రహించి స్తున్నది!
భూక్షేత్రం గర్షిస్తున్నది!!
హిమవన్నగ మదిగో కరిగెను
మహాసముద్రమ్మదిగో పెరిగెను!

సుస్థిర శాంతిం మొలిపిస్తుందట!
సమతల సౌఖ్యం పరిస్తుందట!
గుండెలలో శోధించను వేకువ మెరుపువ!
చిద్రుపలు చిద్రుపలుగా చెదరెను ప్రుచ్చులప్పుచ్చులు!!

పిరంగులు కలకలతేసు
పిలుస్తున్నవి ముగ్ధ మంత్రములు కావో?
వాతపోతేముల విరుకిస్తున్నవి కావో-
మా కోరిక పావురాయి అక్కలు!

ఒకతి ధరల ద్వారము అరుపుక
చనుదెంచినదట భవిష్య గీతిక!

చదవండి
[తెలంగాణా క్రొత్త నవల]
సింహ గర్జన
వెల: 2—4—0

"పెంపుడు కొడుకులో ఒక దృశ్యం

బంగారం ఉచితం

మా నూతన అమెరికన్ బంగారమును అందరికి తెలియజేయుటకొరకు మేము ఉచితంగా, ఒక నమూనా పెట్టెలో డైమండ్ కట్ 4 గాజులు, ఒక క్రొత్త డిజైన్ నెక్‌లేసు ఒక జత దిద్దులు, రెండు బొంబాయి ఫాషన్ వుంగరాలు, అదనంగా 4 పిల్లల అమెరికన్ నూతన బంగారం పెట్టి ఉచితంగా యివ్వదలచినాం ఈరోజే ఉచితబంగారం, నమూనా పెట్టెకొరకు వ్రాయండి. మా మహాదనకొరకు ఎదురుచూడకండి.

GOLDEN JEWELLERS (V. V)
JULLUNDUR CITY (E. P)

ఆంధ్రరైతాంగాన్ని, కార్మికుల్ని దోచుకొని కోట్ల ధనం ఆర్జించిన బ్రిటిష్ కంపెనీ

లాభాల రక్షణకు బీద కార్మికులపై ప్యారీకంపెనీ దాడి

బ్రిటిష్ పెట్టుబడిదారుల కంపెనీయైన ప్యారీకంపెనీ ఆంధ్ర రైతాంగాన్ని కార్మికవర్గాన్ని దోచుకొని కొన్నిలక్షల పెట్టుబడితో కొట్లాది రూపాయలు లాభం ఆర్జించింది. ఈ లాభాలు ఏవిధంగా ఆర్జించినదో నేడు లాభాలురక్షణకు తక్కువమందితో ఎక్కువ పనిచేయించుటకు ఏవిధంగా కుట్ర పన్నుతోన్నదో సామర్లకోట ప్యారీకంపెనీ పంచదార ఫ్యాక్టరీ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ బి. ఎల్. ఎన్. శాస్త్రి ఈ వ్యాసంలో వివరించారు.

జాతీయ పరిశ్రమలను వెబ్బతీస్తూ, యిటు కార్మికులను, అటు రైతాంగాన్ని, మన దేశంయొక్క ఆర్థిక జీవితాన్ని గుప్పెట్లో పెట్టుకొని అధికారం చెలాయించే బ్రిటిష్ పరిశ్రమల్లో ప్యారీ కంపెనీ నడుపుతున్న పరిశ్రమలు ప్రధానమైనవి. కొన్ని వేల రూపాయల పెట్టుబడితో ప్రారంభమైన ఈ సంస్థ తన లాభాలనుంచి వాటాలను (షేర్లు) పెంచుతూ కొన్నికోట్ల రూపాయల సంస్థగా మార్చగలిగింది తెల్లదొరలకు డైరెక్టరుగా వేలాది జీతాలు, స్వదేశాలకు పోవడానికి సెలవు తదితర సౌకర్యాలు కలుగజేస్తూ, సామాన్య కార్మికుల, రైతాంగంయొక్క పొట్టగొడుతూ ఉన్నది. ఈ కంపెనీ యాజమాన్యాన సామర్లకోట పంచదార ఫ్యాక్టరీ నడుస్తూ వుంది.

13 లక్షల 64 వేల రూపాయల పెట్టుబడితో ప్రారంభమైన ఈ పరిశ్రమలో 1931-43 సంవత్సరాల మధ్యఅనగా 12 ఏళ్ళలో 45 లక్షల రూపాయలు లాభం పొందారు. అంటే పెట్టుబడిపై 3½ రెట్లు గడించారన్నమాట ఈ లాభాలనుండి పెట్టుబడి వాటాలను 23 లక్షల 60 వేలకు పెంచారు. యింతంత లాభాలను సంపాదించిన ఈదేశాలలోనే 1940వ సంవత్సరములో తమ న్యాయమైన హక్కులకై సమ్మె చేసిన 400 మంది కార్మికులను పొట్ట చేతబట్టుకొని పోవునట్లు, నిర్దాక్షిణ్యంగా, తొలగించిన పారవేసిన విషయము గమనించతగ్గది.

ఫ్యాక్టరీ ప్రారంభంనుంచి తాటిబెల్లంమీదనే పంచదార ఉత్పత్తి జరుగుతూ వచ్చింది. నిడదవోలు ప్రాంతములో ఆ దళలో తమకు రోజుకు కావలసిన సుమారు 250 టన్నుల తాటిబెల్లానికి సరియైన ఖరీదు యిచ్చిన పాపాన పోలేదు. 1943వ సంవత్సరములో చెరుకుతో పంచదార తయారు చేసేందుకుగాను కేన్ మిల్లును నిర్మించింది రైతాంగానికి సరియైన ధర యివ్వకపోవడం, చెరుకు సకాలంలో తీసుకోకుండా నష్టపరచడం వగైరా ఎన్నో సాగేయి. 1948 లో మధ్యనిషేధం వచ్చేకరకు తాటి బెల్లం, చెరుకు కలిపి ఆడేది. 1948 తరువాత కేవలం చెరుకుపైనే ఉత్పత్తి జరుగుతూ వచ్చింది. ఈ ఫ్యాక్టరీలోని సహచర ఉత్పత్తులు, సోడాగ్యాసు, స్పిరిట్, కన్జెక్షనరీ మొదలైనవి.

కార్మికసంఘం స్థాపన - ప్రారంభ పోరాటాలు

1936 లోనే పంచదార కార్మికులు సంఘటితపడితమ హక్కుల పోరాటం సాగించుటకై ఒకసంఘాన్ని స్థాపించుకొని రిజిష్టరు చేయించుకొన్నారు. ఆంధ్రరాష్ట్రములో ట్రేడు యూనియన్ నిర్మించిన ప్రథమదశలో కార్యకలాపాలు సాగించిన ప్రథమ సంస్థ చిట్టివలసతోబాటు సామర్లకోట కూడా వుంది. 1937లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కార్మికస్థానానికి సామ్రాజ్యవాదుల ఏజంటుకు భంగం కలిగించి జాతీయవాదుల అండగా నిలిచింది. సంఘం పుట్టి పుట్టడంతోనే, మధ్య దళారీకంట్రాక్టు దోపిడీపద్ధతి పోవాలని ఆందోళన చేసి విజయం సాధించింది. స్వల్పంగా జీతాల పెరుగుదల, మరికొన్ని సామాన్య విజయాలు సాధించగలిగింది.

1939 లో ప్యారీకంపెనీ నడుపుతున్న, నెల్లికుప్పం, రాణీపేట, సామర్లకోట కార్మికులు ఒక ఫెడరేషన్‌గా ఏర్పడి, పెట్టుబడిదారీవర్గాన్ని కార్మికులు సంఘటితముగానే ఎదుర్కోవాలన్న చారిత్రిక సత్యాన్ని నిరూపించేరు. కోర్కెల మెమోరాండం ఇచ్చి, సమ్మె నిర్ణయాన్ని తెలియజేసేరు. సమ్మె

బి. ఎల్. ఎన్. శాస్త్రి

ఉధృతంగా ప్రారంభమయింది. కాని ఆనాటి నాయకత్వంలో వున్న కర్ర పెత్తందార్లు, కాంగ్రెసువాదులు సరియైన పద్ధతిలో నడిపించలేదు. ఫలితంగా సమ్మె వెబ్బతిన్నది. ఒక భూనికేనులో యిరికించబడి 10 మంది జైళ్ళపాలు కావడం, 400 మంది కార్మికులు తొలగించబడ్డం జరిగింది.

యుద్ధం ప్రారంభమైన ఫలితంగా ప్రభుత్వం ఇండియా రక్షణ చట్టం అమలులో పెట్టిన కారణంగానుకొందరు ప్రజానాయకులు అరెస్టు కావడం, కొందరు రహస్య జీవితంలోనికి పోవడం కారణంగాను, యితర నిర్బంధాలవల్ల, పెత్తందారీ నాయకుల అజ్ఞానంవల్ల యూనియను కార్యకలాపాలు తాత్కాలికంగా మూలపడ్డాయి. అయినా కంపెనీ దినులతోను, భయంతోను, పూర్తి మద్దతు ఇచ్చి గత యుద్ధ కాలంలో సామ్రాజ్యవాదుల ఏజంటుగా పనిచేసిన రాయిస్టులను ప్రోత్సహించి పోటీయూనియన్‌ని పెట్టించింది. కాని కార్మికుల ముందు బట్టబయలై నామరూపాలు లేకుండా పోయింది. 1947లో ప్రకాశం పంతులుగారి, ప్రజా రక్షణ, చట్టం పేరుతో కార్మిక నాయకత్వం రహస్యంగాను, జైలులోను ఉన్న సందర్భములో అధ్యక్షస్థానంలోనికి వచ్చిన, అప్పటి కాంగ్రెసు శాసనసభ్యుడు, తరువాత సోషలిస్టు నాయకుడు, యిప్పుడు ప్రజాసోషలిస్టు నాయకుడు అయిన, బి.యస్. మల్లిఖార్జున రావుగారుకూడా కార్మికులమందు బట్టబయలై నిలవలేకపోయేరు. అల్లాగే ఆంధ్ర రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు, అప్పటి రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి, యిప్పటి కృషికార్ నాయకుడు, సర్దార్ గౌతులచ్చన్న ఏదో సంఘం పెట్టినట్లు కాగితాలపై వ్రాసుకొన్నారు. టిక్కెట్టు సూచకతిరుగు ముఖం పెట్టేరు. ఉద్యమం విచ్ఛిన్నకులకు గుణపాఠం నేర్పడం యీ సంఘంయొక్క ప్రత్యేకత.

యూనియన్ ఆందోళన : విజయాలు

1947 లో యూనియన్ కార్మికుల కోర్కెలతో ఒక మెమొరాండమును దాఖలుచేసి ఆందోళన ప్రారంభించింగ, పరిస్థితి సీజను అయిపోగానే తీసివేయబడే కార్మికులకు పరిహారం ఇవ్వాలని చేస్తూ వచ్చిన ఆందోళనను మంతలపరిచి, ఏ సంవత్సరం 1948 నుండి 1950 సంవత్సరాలు ఆ కార్మికులకు జట్టుబట్టి పని చెయ్యడానికి రోజు వారీ పనులు భాగాలు కల్పి ఎడ్డ... అంటే నిజంలో 13లక్షలన్న మాట. గత సీజనుకంటే రోజులుతగ్గి, చెరకుధరతగ్గి, ఎస్టాబ్లిషుమెంటుఖర్చులు తగ్గిన ఈ సీజనులో కంపెనీ 10 లక్షల నష్టంవచ్చిందని చెప్పుకుంటూంది.

అరుగుదల ఫండ్సు పేరుతో 45 లక్షలు జమచేసింది. కంపెనీ ప్రధానంగా గత 2 సంవత్సరాలోనూ, 10 లక్షలు జమచేసింది. ఈ తంతు అంతా వాస్తవ లాభాలను మరుగుపరచి, కార్మికుల కడుపుకొట్టడం ప్రబల కళ్ళలో కారం కొట్టడంకోసం మాత్రమే.

కార్మికులపై దాడి

ఈ విధంగా లాభాలు వాస్తవంలో పెరుగుతున్నా, మాయగారడీ లెఖ్ఖలు తయారుచేసి, కార్మికుల పొట్టకొట్టాలని, సంఘాన్ని దెబ్బతీయాలని కంపెనీ సమకట్టింది. తాను రెగ్యులర్ కార్మికులు కామార్చినమాత్రనప్పి, 13-4-53 వ తేదీన, 143 మంది సీజనల్ కార్మికులను 310 మందిని మొత్తం 453 మందిని తొలగించింది. ఈ అన్యాయం తొలగాలని ఆందోళన సాగుతూ వుండగా, 9-6-53 వ తేదీన 142 మంది రెగ్యులర్ కార్మికులను అధిక లాభాలు తీస్తున్న కన్జెక్షనరీ డిపార్టుమెంటును మార్చబోతున్నట్లు చెప్పి ఆ సెక్షనులోని 46 మందిని మొత్తం 188 మందిని తొలగించింది. 4-7-53 న తిరిగి 30 మందిని తొలగించింది. ఈ విషయముపై యూనియన్ ఆందోళన చేస్తోంది. కార్మిక శాఖామంత్రిని, లేబరు కమిషనరుని యూనియన్ ప్రతినిధులు స్వయంగా కలుసుకొని వెంటనే తగిన చర్య తీసుకోవలసినదిగా కోరుచూ మెమోరాండం ఇచ్చినారు.

అమితమైన లాభాలు సంపాదిస్తూ, తక్కువమంది పనివారిచే, ఎక్కువ పని చేయించి, మరింత లాభాలను దోచుకునే ప్యారీ కంపెనీ కుట్రను భగ్నం చేసి, కార్మికులకు న్యాయము కలిగేటట్లు అన్ని కార్మిక సంఘాలు, తదితర ప్రజా సంఘాలు ఆందోళన చేయవలసి ఉంది.

బడి పంతులు

(13 వ పేజీ తరువాయి)

ఆరోజు ఊరంతా ప్రొద్దుటే తిరిగాడు పిల్లలకోసం. ఇన స్పెక్టరుగారు వస్తున్నారు. తప్పకుండా పిల్లలందరూ కావాలని హెచ్చరించేడు. దారిలో రాంబాబును చూచి శివయ్య ఉలుక్కుపడ్డాడు. "ఏమయ్యా మన ఎలచ్చన్లు దగ్గిర కొస్తున్నాయి. మన తరపున గట్టిగా పనిచెయ్యాలి" అంటూ ఆపుజేశాడు. "అలాగేనండి అంటూ తప్పించుకొని స్కూలులో పడ్డాడు. క్లాసులన్నీ నిండుగా ఉన్నాయి. ఇన స్పెక్టరు వచ్చేడు. ఇన స్పెక్షను ప్రారంభమయింది. "ఏమయ్యా మాస్టారు ఈ హాజరు పట్టీలన్నీ ఎప్పుడు థిర్టీ సీసినట్టు, ఏం, రోజూ బార్డాఫీసు చుట్టూ తిరగడమేనా పిల్లలకు చెప్పడమే మైనా ఉందా? మీ కందరకూ ఇదొక నాటకమయింది. నెలపొడుగూ బోర్డాఫీసు చుట్టూ తిరుగుతారు బలిభుక్కుల్లగా" అన్నాడు అర్థాంతరంగా. "జీతాలు రావడం లేదండి, చెప్పుకుందామని వెళ్ళేను" అన్నాడు "మీరు జీతాలకోసం తిరుగుతూంటే పాఠాలు చెప్పేదెప్పుడు మీ ఆటలన్నీ నాకు తెలుసులే. ఇలాగుంటే ఏం లాభం లేదు. మన్యం పట్టవలసిందే తెలుసా" అన్నాడు గట్టిగా. ఎర్రబడిన ముఖంతో దీపస్తంభంలానిలబడిపోయేడు శివయ్య. "సోగ్గాతయారయి, కూర్చీలో కూచోడంకాదు బుట్ట బొమ్మలా పాఠాలు చెప్పాలి తెలుసా. నీ నోట్సు ఆఫ్ లెసన్సు దరిద్రంగా ఉన్నాయి" అంటూ గ్రేసమ్మ వైపుచూసేడు ఇన్‌స్పెక్టరు. ముచ్చెటుట్లతో గోడ దగ్గర బొమ్మలా నిలబడిపోయింది గ్రేసమ్మ అంతటితో ఊరుకున్నాడా - "ఈ బడి ఇంతపాడు బడిపోయింది. గోడలన్నీ పోయేయి. వర్షం కురుస్తూంది. మరొకయిల్లు అద్దెకు ఎందుకు తీసుకోరాదు? మంచిచిల్లో స్కూలు పెట్టకపోతే స్కూలు ఎత్తివేస్తానని చెప్పండి. ఊళ్ళోవాళ్ళు ఒక్కరూ రారే! స్కూళ్ళు ఇన స్పెక్టరు దొచ్చేడని. పెద్దిపాడులో చూడండి మేస్టర్లతో సహ ఊళ్ళో వాళ్ళంతా పిండివంటల దగ్గర నుండి పాలవరకు సప్లయిచేసేరు" అన్నాడు. శివయ్య "ఈ ఊళ్ళో అంత పట్టించుకున్నవాళ్ళు లేరండి, ఊళ్ళో ముగ్గురు నలుగురు తప్ప అందరూ బీదవాళ్ళే" "అంత తెలివైన వాడివన్న మాట" అన్నాడు ఇన స్పెక్టరుగారు గట్టిగా. వళ్ళు మాట్లాడలేకపోయేడు శివయ్య. ఓపికున్నంత మట్టుకు సప్లయిలు చేసినా స్కూలంతా తనకూ, చేరో రిమార్కు కిరీటం పెట్టేడు ఇన స్పెక్టరు.

బడి పంతులంటే అంత చులకన ఎలా వచ్చింది అని విచారించేడు శివయ్య. బడిపంతుల్ని బాగా హీనపరిచేసేది, ఊళ్ళో బాగా మిడిసిపడే కామందులు. వాళ్ళ పిల్లల్ని ప్రత్యేకంగా ఉన్నడబ్బుతో కుక్కను పిలిచినట్టు పంతుల్ని ఇంటికి పిలిపించి చెప్పించుకోగలరు. బడిపంతులు ఆర్థిక వైన్యం వాళ్ళింటి వరండాలకు కట్టి ఉంచుతుంది. చాలనికాలాలతో బాధపడుతూ డబ్బుకోసం ఆర్రులు చాచుతారనిఅంత మలకినగామాట్లాడతారు. వాళ్ళపెద్ద న్యాయిని బడిమీదికి కూడ ప్రసరింపచేస్తారు. నియామలుగా అక్కడకి బడి ఎత్తివేస్తే బాధపడేది ఖర్చుపెట్టి చదువుకోలేని పిల్లలేగా. కాలరైతుసాంబయ్య కొడుకు బడికి పోతుంటే గాంబాబు "నీకేం చదువుగా పోయి పొలంలో పని చేసుకోకో" అంటే, కుర్రవాడు గోల పెట్టేడు. వాళ్ళ బాబు పొలం పనిలో పెడితాడేమోనని. చదువులు చెప్పే వాళ్ళు కాలి చస్తూంటే కడుపు కాలి చస్తూంటే వాళ్ళ పిల్లలుమాత్రం చదివి ఏం ఉద్యోగాలుస్తారని, చదువుల సరస్వతుల ప్రత్యక్ష దృష్టాంతాన్ని చూచుకొని విద్యార్థుల బడిమానిపించి పొలంలో పెట్టుకుంటూన్నారు, చేతి ఆసరాకు. రోజురోజుకు దరిద్రం నములుకు తింటూంటే పిల్లల్ని పెంచేసుకుంటూన్నారు, దరిద్ర రాక్షసితో యుద్ధం చేయడానికి. అయినా కష్టాలు గడిచే టట్టులేవు దారిద్ర్యం సెత్తిన కూచోకపోతే వాళ్లు మాత్రం వాళ్ళ పిల్లలికి విద్యాబుద్ధులు ఎందుకుచెప్పించుకోరు. ఒక మంత్రి ప్రముఖుడు పడగాలప్పుడు వీధే మందు లెండల్లో పిల్లల్ని బడికి రప్పించి వర్షాకాలంలో వాళ్ళ తలిదండ్రులతో పొలంపనులుచేయించాలంటాడు. మరొక పెద్దమంత్రి పొగాలతోపాటు కమ్మరి, వడ్రంగం, నేత అన్నీ పిల్లలకు చెప్పేయాలంటాడు. అంత చిన్న తనంలో అభిమానవృత్తి నిర్ణయించుకుంటే జ్ఞానమెక్కడది వాళ్ళకు. కోతుల బడిగా తయారు చేద్దామని, ప్రతి ఊరు కిష్కింధ చేద్దామని ఆ అమాత్యశేఖరుని దివ్యనిర్ణయం. ఎందుకు పుట్టిందో ఆ అమాత్యశేఖరునికి సంవత్సరానికో విద్యా విధానం పెట్టి 'కాకరకాయ' 'కీకరకాయ'ని చదివించేటట్టుగా ఉంది. ఎంత విచారించి ఏం లాభం? తనొక బడిపంతులు.

చలిపోటుమీద పులిపోటు. ఎలక్షన్లు వచ్చేయి. పాపాయి జ్వరం తగ్గుతూ తగ్గుతూ హెచ్చింది. ఎందరు కబుర్లు పంపినా పాపాయిని వదిలి వెళ్ళలేకపోయాడు. ఎలక్షన్లు అయిపోయాయి. రాఘవయ్య ఓడిపోయాడు. రాంబాబు వెసిడెంటయ్యేడు. శివయ్యంటే ఈసారి రాంబాబు ఆదరంగా మాట్టాడటంలేదు కాని రాఘవయ్యకు శివయ్యమీద పికవరకు కక్ష ఉంది. రాఘవయ్యవడత పూర్తిఅర్థం చేసుకున్నాడు. ప్రొద్దుటూకి కొంచెం నేపయింది భాదపడుతున్న పాపాయినిబదలి త్వరగా గ్రేసమ్మ ఇంటికి వెళ్లాడు. గ్రేసమ్మ "ఇలా వచ్చారేం, పాపాయికి ఎలా వుంది" అని ఆత్రంగా అడిగింది. "పాపాయి విషయంకంటే నీ విషయం ప్రమాదంగా ఉంది. సోదరీ సోదరుల్లా కష్టసుఖాలు చెప్పుకుంటూ తోడుగా ఈ ఊళ్లో బతుకుతున్నాం తెలియనిత్రాచునిన్నూ చుట్టుకొందని నేను ఇప్పటికి పూర్తిగ గ్రహించలేకపోయేను. రాఘవయ్య నీకుపడి సాగ్గుడబ్బు అప్పిచ్చి తీసుకోకపోవడం నీమీద దయచేత గౌరవంచేత కాదు. వాడి కామానికి నిన్నొక ఆటబొమ్మగా ఉపయోగించుకోడానికే. వాడికి నీ మీద ప్రేముందని మోసపోకు అంత ప్రేముంటే తక్కువ జాతని నీవు ఇంత వరకూ ఈ దేశు చిరర యింట్లో ఎందుకుంటావు? నీలాంటి పవిత్ర హృదయాలను ఎంతమందినో కులాసాగా పాడుచేస్తారు. నెలం పోయిం తరువాత నీవు నేనేదేముంది మోసులా బ్రతకడం కంటె. జాగ్రత్త" అని గంభీరంగా ఉపదేశంతో చెప్పేడు. గ్రేసమ్మ నిలువువా నీరయింది. కళ్ళు చెమ్మగిల్లేయి. వణుకుతూ 'మేస్టారు' అని భోరుమని ఏడ్చింది. గ్రేసమ్మ తల్లి విస్తుపోతూ విచిత్రం చూస్తూన్నట్టు ఉండిపోయింది. గ్రేసమ్మతల పైకెత్తలేదు. "ఉద్రేకంతో బాధపెట్టేనే" అనుకుంటూ శివయ్య అరతలికి వడిచేడు

శివయ్య ఇంటికి చేరాడు, వెర్రి విధాలుగా "పాపాయి కళ్ళు తెరవకుండా ఉన్నాయి" అని అమాయకంగా ఏడ్చేడు. అని కలుపనికిరాగుమీదపడి ఏడుస్తూన్న శివయ్య, అత్తమ్మలూ, బుర్రూ లేక పాటు. ప్రాతిక పరిస్థితులకు అతీతులమనీ, చలిని గుర్తించమనీ చలిదేశాల వారమనుకుంటే బిర్రబిగదీసుకు పోతారు కదా!

మానవులపై ప్రాతికపరిస్థితులకు ఎట్టి ప్రభావం లేదనే గోరాగారి చితండవాదన క్రమంగా శంకరాచార్యుల వారి మిధ్యావాదంలోకి దిగజారుతుంది. ఉదాహరణకు 44 పేజీలో వారిలా వ్రాశారు.

"విశ్వము ఒకటున్నది: దానిలోనో దాని పరిణామక్రమంలోనో మానవుడు ఒక భాగమనుట ఆస్తిక విజ్ఞానపోకడ. దీనినిబట్టి మానవునికి స్వేచ్ఛలేదు. ఇది బానిసత్వ లక్షణం."

అంటే "విశ్వమునేద" ఒకటున్నదని గుర్తించడమే "ఆస్తికత్వ"మని గోరాగారి భయం. విశ్వములో 'మానవుడు భాగమవడమే బానిసత్వ లక్షణమని వారి భీతి.

పరమాత్మ ఒకటే సత్యమనీ, సమస్త చరాచర ప్రపంచం దాని ప్రతిబింబమని శంకరుని అద్వైతవేదాంతం చెబుతుంది. అజ్ఞానం వలన 'జగత్తు మిథ్య అని' తెలిసికోలేని జీవుడు సంసార తాపత్రయంలో పడిపోతున్నాడనీ, జ్ఞాని అయినవాడు వాటన్నిటికీ అతీతుడుగా ఉంటాడనీ, 'జీవబ్రహ్మైక్య వేదాంత రహస్యం' ప్రబోధించుకుంది.

శంకరునివలెనే గోరాగారు విశ్వమనునది ఒకటుందని గుర్తించ నిరాకరించుతున్నారు. అలా వుందనుకోడం అజ్ఞానమని, సంసార తాపత్రయమని శంకరు లాక్షేపించారు. గోరాగారు ఆస్తికత్వమనీ, బానిసత్వ లక్షణమనీ

(మిగతా 7 వ పేజీలో)

నవచైనా విద్యాలయాలు

[4 వ పేజీ తరువాయి]

రోజులో ఏ ఒక పూటమాత్రమే తెరచి, లేబరేటరీపరికరాలను పూర్తిగ వినియోగించుకోకుండా పూర్వం విద్యాలయాలు వుండేవి. ఇప్పుడలాగ కాకుండా పూర్తిగా ఉపయుక్తం చేసుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య కానేకాదు. బ్రహ్మాండమైన దేశ ఆర్థిక పర్వతోముఖ ఆర్థిక పునర్నిర్మాణ కృషిలో పాల్గొనేటందుకు తగినంత మంది విద్యా నిపుణులను అతి త్వరలో ఎలాగ సంసిద్ధం చేయగలుగుతేదే నవచైనాకు నేటి సమస్య. స్కూళ్ళలో ఎప్పుడుగనే ముగ్గురుగనే, విద్యార్థులను వివిధపనులలో నియోగిస్తున్నారు. దానివల్లకి యే విషయంలో అభిరుచి వుంటే ఆ రంగంలోనే అతనికి ఉద్యోగం లభించబడుతుంది. వారుచేస్తున్న ఉద్యోగాలు వారి సంతృప్తికి, జీవిత సౌఖ్యానికి భరోసా నొసంగాలి. ఇదే విద్యా విధాన ప్రధాన లక్ష్యం.

ఉత్సాహపూరిత నూతన వాతావరణం

నవచైనా విద్యావిధానంలో అవలంబిస్తున్న, విప్లవాత్మిక పద్ధతులవలన చైనాలో ఉత్సాహపూరిత నూతన వాతావరణం జనించింది. ప్రతివిద్యార్థి, ఉపాధ్యాయుడు తమ సంస్థలను జాగ్రత్తగా నిర్వహించేందుకు ఎంతో ఆశక్తి, శ్రద్ధను, పట్టుదలను చూపుతున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగిన వసతి విద్యాసౌకర్యాలను కలిగించేందుకు ప్రభుత్వం కృషి సల్పుతున్నది. 51 లో కంటె ఉపాధ్యాయుల జీతం 18.7% హెచ్చింపబడింది. వీరికి ఉచితవైద్యాది సౌకర్యాలను ప్రభుత్వం కల్గిస్తున్నది. విద్యార్థులు ఉపాధ్యాయుల దేశంలోని వివిధ రమణీయప్రదేశాలను నూతన నిర్మాణాలను తిలకించేటందుకు, ప్రయాణ సౌకర్యాలను కలిగిస్తున్నది పెకింగ్ నుంచి యీ సంవత్సరం 10 కేల మంది విద్యార్థులు వినోదయాత్రకు బయలుదేరి వెళ్ళారు.

నేడు నవచైనా విద్యా విధానం సర్వతోముఖంగా వికసిస్తున్నది. దేశ ఆర్థిక, సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో సముత్సాహంతో విద్యార్థులు కృషి సల్పుతున్నారు

కోరడమంటే డబ్బు పెట్టి నిరుద్యోగం కొనుక్కోవడ మన్నమాట" అనే పాతమెత పూర్వపు రోజులలో వినవచ్చేది. ఇప్పుడు నవచైనాను ఎదుర్కొంటున్నది, నిరుద్యోగ సమస్య కానేకాదు. బ్రహ్మాండమైన దేశ ఆర్థిక పర్వతోముఖ ఆర్థిక పునర్నిర్మాణ కృషిలో పాల్గొనేటందుకు తగినంత మంది విద్యా నిపుణులను అతి త్వరలో ఎలాగ సంసిద్ధం చేయగలుగుతేదే నవచైనాకు నేటి సమస్య. స్కూళ్ళలో ఎప్పుడుగనే ముగ్గురుగనే, విద్యార్థులను వివిధపనులలో నియోగిస్తున్నారు. దానివల్లకి యే విషయంలో అభిరుచి వుంటే ఆ రంగంలోనే అతనికి ఉద్యోగం లభించబడుతుంది. వారుచేస్తున్న ఉద్యోగాలు వారి సంతృప్తికి, జీవిత సౌఖ్యానికి భరోసా నొసంగాలి. ఇదే విద్యా విధాన ప్రధాన లక్ష్యం.

ఉత్సాహపూరిత నూతన వాతావరణం

నవచైనా విద్యావిధానంలో అవలంబిస్తున్న, విప్లవాత్మిక పద్ధతులవలన చైనాలో ఉత్సాహపూరిత నూతన వాతావరణం జనించింది. ప్రతివిద్యార్థి, ఉపాధ్యాయుడు తమ సంస్థలను జాగ్రత్తగా నిర్వహించేందుకు ఎంతో ఆశక్తి, శ్రద్ధను, పట్టుదలను చూపుతున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగిన వసతి విద్యాసౌకర్యాలను కలిగించేందుకు ప్రభుత్వం కృషి సల్పుతున్నది. 51 లో కంటె ఉపాధ్యాయుల జీతం 18.7% హెచ్చింపబడింది. వీరికి ఉచితవైద్యాది సౌకర్యాలను ప్రభుత్వం కల్గిస్తున్నది. విద్యార్థులు ఉపాధ్యాయుల దేశంలోని వివిధ రమణీయప్రదేశాలను నూతన నిర్మాణాలను తిలకించేటందుకు, ప్రయాణ సౌకర్యాలను కలిగిస్తున్నది పెకింగ్ నుంచి యీ సంవత్సరం 10 కేల మంది విద్యార్థులు వినోదయాత్రకు బయలుదేరి వెళ్ళారు.

నేడు నవచైనా విద్యా విధానం సర్వతోముఖంగా వికసిస్తున్నది. దేశ ఆర్థిక, సాంస్కృతిక, వైజ్ఞానిక రంగాలలో సముత్సాహంతో విద్యార్థులు కృషి సల్పుతున్నారు



హాలీవుడ్ సిక్చర్స్‌వారి "ప్రపంచం" లో చంద్రగా నటించిన వరశింహారావు

గ్రంథ సమీక్ష

"ప్రజాస్వామ్యం పెరగాలంటే నాస్తికత్వం కావాలి"

రచన : గోపరాజు రామచంద్రరావు,

నాస్తిక ప్రచారశాఖ - పడమట, వయా విజయవాడ.

70 పేజీలు వెల 10 అణాలు

ఈ పుస్తకంలో (1) నాస్తికత్వం యొక్క పూర్వరూపం, (2) మార్క్సువాదంలోని ఆస్తిక పోకడ, (3) ప్రజాస్వామ్యం పెరగాలంటే నాస్తికత్వము కావాలి అనుమూడువ్యాసాలున్నాయి వీటిలో గోరాగారు చెడుగులన్నిటికీ ఆస్తిక సిద్ధాంతాలే కారణమనీ, తాము ప్రబోధించే 'నాస్తికత్వం' సర్వరోగ నివారిణనీ వాదించారు.

ప్రస్తుత సమాజంలో తాము పడుతున్న బాధలకు కారణం దైవమనో, కర్మయనో నమ్మితే, వాటిని తొలగించుకోడానికి సమిష్టి కృషి అవుసరమనే సత్యాన్ని ప్రజలు గుర్తించలేరు. అందుచేత మూఢ విశ్వాసాలను విడనాడి, చైతన్యవంతులయినపుడే ప్రజానీకం ప్రస్తుత సామాజిక విధానాన్ని మార్చేందుకు జరిగే పోరాటంలో సముచిత పాత్రను నిర్వహించగలుతారని అభ్యుదయ పరులందరూ అంగీకరించుతారు.

కాని గోరాగారి వాదంలో అలాటి వాస్తవికదృష్టి లోపించింది. అందుచేతనే వారిలా అనగలిగారు:

"చైతన్యయుతమయిన శక్తి అయినా సరే, పరిణామం పొందే పదార్థమైనా సరే, ప్రకృతి నియమాలైనా సరే సృష్టికి మూలమని సిద్ధాంతీకరిస్తే అప్పుడు మానవ జీవితము అందులో ఒకభాగమై పోయి, మానవునకు స్వేచ్ఛలేదని చెప్పవలసి వస్తుంది. అందుకనే శంకరుడు చెప్పిన కర్మసిద్ధాంతంలోగాని, మార్క్సుచెప్పిన భౌతికవాదములోగాని మానవునకు స్వేచ్ఛలేదనిన్నీ మానవుని భావాలు పూర్వజన్మ కర్మ ఫలితముగానో, లేక భౌతిక పరిస్థితుల ప్రభావమువల్లనో ఏర్పడుతున్నాయని తమ సిద్ధాంతరీత్యా వారు చెప్పక తప్పింది కాదు... ఈ రీతిగా శంకరుడు, డార్విను, మార్క్సు ప్రతిపాదించిన సిద్ధాంతాలు ఒకేరకముగా తప్పు."

[23, 24 పేజీలో చూడండి]

శంకరాచార్యుల అద్వైత వేదాంతాన్ని, డార్విన్ పరిణామవాదాన్ని, మార్క్సు భౌతికార్థిక భౌతిక వాదాన్ని కలగా పులగంచేసి మార్క్సు కూడ 'ఆస్తికవాదే'ననిగోరాగారత్వప్తి పెంచుతున్నారు. అంతేగాదు. "సృష్టికర్త దైవభావమునే, వారికి ఆక్షేపణ ఉందిగాని పరిణామం పొందుతున్న పదార్థాన్నో, లేక ప్రకృతి నియమాలనో దైవం అంటే వారికి ఆక్షేపణ లేకపోయింది" అని సైతం ఆరోపించుతున్నారు. [26 వ పేజీ]

మార్క్సు ఎదటా పదార్థాన్ని గాని ప్రకృతి నియమాలను గాని దైవమని పలువలేదు. మానవుడు ప్రకృతి నియమాలకు దాసుడనీ చెప్పలేదు. గోరా

దీనేడు, కిలకిల నవ్వే పాపాయి కొరకు వారిపోయింది. "పాపాయి మీనాన్న రోజు చస్తున్నాడు. నీ కొక్కసారి వెళ్ళిపోయేవమ్మ" అని పలకరించేడు గ్రేసమ్మ కళ్ళనీళ్ళు కక్కుకూ, ద్వారం దగ్గర నిలబడిపోయింది. శివయ్య "గ్రేసమ్మ పాపాయి వెళ్ళిపోయింది" అని ఏడ్చేడు. రాత్రంతా విషాదం కళ్ళు తెరుచుకుంది గ్రేసమ్మ పిల్లల్ని దగ్గరిని ఇంటికి తీసుకుపోయి పడుకో పెట్టింది

రెండు రోజుల్లోనే శివయ్యకు ట్రాన్సఫరు ఆర్డరు వచ్చింది. నిలంగా ఎవరి ప్రభావమో మన్యమే పొమ్మన్నారు శివయ్యను. రాఘవయ్య ఎక్కిలిగా వచ్చేడు — "ఏమయ్యా పంతులు మన్ని వేసేసింటకదూ, నీ కొడ్వలు గుర్తిగా ఇస్తుడు" అన్నాడు. పుస్తకాలు అమ్మి అప్పులు తగ్గించేడు. ఊరు నుండి ప్రయాణమై వెళ్ళిపోయేడు శివయ్య. గ్రేసుతో ఎంతో మాట్లాడేడు. ఎన్నో వచ్చచెప్పేడు. ఊరు విడచి వళ్ళే ఆఖరు క్షణంవరకూ జాగ్రత్తగా మసలుకోమని చెప్పేడు. మగమేస్టర్లకి ఊళ్ళో అన్యాయాలకు ఆగలేక పోతున్నారు ఇక ఆడవాళ్ళు ఎలా తట్టుకో లరు? ఎంత జాగ్రత్తగా ఉంటే మట్టుకు. "త్వరలో నీవు ఈ ఊరు మారేటట్టు బోర్డాఫీసులో ప్రయత్నం చేస్తానని" గ్రేసమ్మతో చెప్పేడు. శివయ్య కొత్త బడిలో చేరి పాఠాలు చెబుతున్నాడు. కొత్త ఊరు వచ్చి సెలవుపూటగా కాలేజు వాళ్ళనిన్నాడు- "గ్రేసమ్మకు కన్నీరు వచ్చిందనీ, అవమానం గానంటేకి మూలలో పడి మరణించిందని" శివయ్య [illegible] కాలు బాధపడ్డాడు తన చెవులు పోయినట్టు "ఎలా అవుతుందని అన్నాడే భయపడ్డాను" అని [illegible] శివయ్య.

భయపడకండి అన్నిదశలలోని మూలవ్యాధులకు
కె. వి. ఆర్. మూలవ్యాధి నివారిణి
K. V. R Piles Cure
ట్రేడ్ మార్కు
11 రోజుల కోర్సు చాలును.
ఖరీదు 5/- లు;
ప్యాకింగు & పోస్టేజీ అదనం
నమూనాలకు: కవిరాజ్ కొప్పుల వెంకట్రావు బి. యస్.,
కొల్లపూడి, తూర్పు గోదావరిజిల్లా, సదరన్ రైల్వే.

శులేకా
కాటన్ పేనా ఇంకు
రంగులో ప్రత్యేకతలు గల ప్రయోజనకరమైన ఇంకు.
(అన్ని పో